
సదాశివపేట : వెల్టూర్‌లో చీరలు పంపిణీ చేస్తున్న టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్


కందిలో బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్


నారాయణఖేడ్‌లో చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


నారాయణఖేడ్ : మహిళలతో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు

# తెలంగాణ పథకాలు ఆదర్శం

- బీఆర్‌ఎస్‌తోనే ఆడపడుచులకు ఆదరణ
- చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్
- ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి
- జిల్లావ్యాప్తంగా మహిళలకు చీరల పంపిణీ

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. సదాశివపేట మండల పరిధిలోని వెల్టూర్‌లో సర్పంచ్ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్‌కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆడబిడ్డలకు బతుకమ్మ కానుకగా చీరలను అందజేస్తున్నారన్నారు. మహిళల ఆత్మగౌరవం పెంచడమే బతుకమ్మ చీరల పంపిణీ ఉద్దేశమన్నారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. కంది ఎంపీడీవో ఆవరణలో బతుకమ్మ చీరలు, కేసీఆర్ స్పోర్ట్స్‌కిట్లను ఆయన అందజేశారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఆడపడుచులకు ఆదరణ కల్పిస్తూ సముచిత గౌరవం కల్పిస్తుందని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. బతుకమ్మను నిరుపేదలు ఘనంగా నిర్వహిచుకోవాలనే ఉద్దేశంతో ఆడపడుచులకు కానుకగా ప్రభుత్వం చీరలను పంపిణీ చేస్తున్నదన్నారు.

తెలంగాణ ఆడబిడ్డలకు పసుపు-కుంకుమ కింద సర్కారు సారెగా ప్రతి ఏటా బతుకమ్మ చీరలను అందించి గౌరవిస్తున్నదని బొల్లారం మున్సిపల్ చైర్‌పర్సన్ కొలన్ రోజాబాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్‌లోని కేబీఆర్ కాలనీతోపాటు 4, 5, 16 వార్డుల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.

జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ రేఖాకృష్ణ, ఎంపీటీసీ సంతోషీమహేశ్ చీరలను పంపిణీ చేశారు. నల్తూరులో ఎంపీపీ రవీందర్‌గౌడ్,


బొల్లారం : చీరలు అందజేస్తున్న కౌన్సిలర్ చంద్రారెడ్డి

సర్పంచ్ జనార్దన్, జిన్నారంలో సర్పంచ్ లావణ్యాశ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటేశంగౌడ్ చీరలను అందజేశారు.

గుమ్మడిదల, మంభాపూర్‌లో చీరలను ఎంపీపీ ప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ కుమార్‌గౌడ్ పంపిణీ చేశారు.

మునిపల్లి మండలంలోని లోనికలాన్, అంతారంలో ఎంపీటీసీ రేణుకావేంకటేశం, సర్పంచ్‌లు శంకర్ బతుకమ్మ చీరలను అందజేశారు. న్యాల్‌కల్ మండలం మల్గి గ్రామంలో బతుకమ్మ చీరలను సర్పంచ్ మారుతీయాదవ్ అందజేశారు.

కోహీర్ మండలం బిలాల్‌పూర్‌లో బతుకమ్మ చీరెలను సర్పంచ్ నర్సింహులు, కార్యదర్శి అనూష పంపిణీ చేశారు.


**- సంగారెడ్డి జిల్లా నెట్‌వర్క్, అక్టోబర్ 6**


గుమ్మడిదల : మంబాపూర్‌లో చీరలను అందజేస్తున్న ఎంపీపీ ప్రవీణ, జడ్పీటీసీ కుమార్‌గౌడ్


జిన్నారం : శివనగర్‌లో చీరలను పంపిణీ చేస్తున్న జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్ రేఖాకృష్ణ


జిన్నారం : నల్తూరులో చీరలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ రవీందర్‌గౌడ్, సర్పంచ్ జనార్దన్


బొల్లారం : కేబీఆర్ కాలనీలో చీరలు పంపిణీ చేస్తున్న చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి


రామచంద్రాపురం : భారతీనగర్ ఎంఐజీలో చీరలను అందజేస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి


కోహీర్ : బిలాల్‌పూర్ గ్రామంలో చీరలను అందజేస్తున్న సర్పంచ్ నర్సింహులు

## కులసంఘాల భవనాలకు స్థలాలు

★ పత్రాలు అందజేయనున్న మంత్రి హరీశ్‌రావు

■ సంగారెడ్డి, అక్టోబర్ 6 : ప్రభుత్వం కుల సంఘాల భవన నిర్మాణాలకు జిల్లా కేంద్రాల్లో స్థలాలు కేటాయిస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 7న శనివారం రాత్రి 8:40గంటలకు సంగారెడ్డి పట్టణంలోని పీఎస్‌ఆర్ గార్డెన్‌లో ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు ఆయా కుల సంఘాల జిల్లా అధ్యక్షులకు స్థలాల కేటాయింపు పత్రాలు అందజేస్తారు. గౌడ, ముదిరాజ్, పద్మశాలీ సంఘాలకు స్థలాలను కేటాయించారు.

## నేడు గుమ్మడిదలకు ఎమ్మెల్యే రాక

■ గుమ్మడిదల, అక్టోబర్ 6 : మండలంలో అభివృద్ధి పనులకు శనివారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేస్తారని జడ్పీటీసీ, ఎంపీపీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాంరెడ్డిబావి గ్రామంలో ఉదయం 7:30 గంటలకు, కానుకుంటలో 7:45 గంటలకు, గుమ్మడిదలలో 8:15 గంటలకు, మంభాపూర్‌కు 8:45 గంటలకు, దోమడుగుకు 9:15 గంటలకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

## చేపల పెంపకంతో ఆర్థికాభివృద్ధి

■ జిన్నారం, అక్టోబర్ 6 : చేపల పెంపకంతో మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి చెందాలని జడ్పీ వైస్‌చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ రవీందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం జిన్నారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కొడకంచి, ఊట్ల, అండూరు, మంగంపేట, జిన్నారం, పుట్టగూడ, నల్తూరు, శివనగర్ గ్రామాల మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలను అందజేశారు. ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లలను చెరువు, కుంటల్లో పెంచి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం మత్స్యకారులతో కలిసి చెరువుల్లో చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగురమేశ్, సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పూజారి రాజు, స్థానిక నాయకుడు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

★ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

■ అమీన్‌పూర్, అక్టోబర్ 6 : మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధ్యక్షతన కమిషనర్ జ్యోతిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎజెండా అంశాలను చర్చించి, తీర్మానాలను ఆమోదించారు. మున్సిపల్‌లో రోడ్లు, శానిటేషన్, మెయింటనెన్స్ పనులు, హరితహారంతోపాటు వివిధ అభివృద్ధి పనులకు రూ.10.50 కోట్లను ఖర్చు చేయాలని కౌన్సిల్ తీర్మానించింది. కౌన్సిల్ సభ్యులు వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని చైర్మన్ పాండురంగారెడ్డి సూచించారు. మున్సిపాలిటీ అభివృది బాధ్యత సభ్యులందరిపై ఉందన్నారు. సమావేశంలో డిప్యూటీ ఈఈ వెంకటరమణ, ఏఈఈ ప్రవీణ్, ఆర్వో వెంకటరామయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

■ రామచంద్రాపురం, అక్టోబర్ 6 : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఆర్సీపురం కార్పొరేటర్ పుష్పానగేశ్ అన్నారు. శ్రీనివాస్‌నగర్‌కాలనీ 7వ బ్లాక్‌లో రూ.13లక్షలతో చేపట్టనున్న అంతర్గత డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని ప్రతి కాలనీలో ప్రజలకు కావాల్సిన మౌళికసదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. వంద శాతం ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ జనార్దన్, నాయకులు అలీబాబా, శ్రీను, మల్లేశ్, అశోక్, యాసిన్, రెహ్మాత్, హబీబ్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా అరుణాబాయి

■ సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 6: సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ కె.అరుణబాయి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మహబూబాబాద్ జిల్లా శాంతినగర్ ప్రభుత్వ కళాశాలలో తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించారు. ఇప్పటివరకు మ హిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ హ్యుమేరా సయిద్ పని చేశారు.

తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉపేందర్ ఉద్యోగోన్నతిపై బదిలీపై నల్గొండలోని ఎన్జీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా ఉపేందర్ బాధ్యతలు చేపట్టారు.

## విద్యార్థులకు భోజన ప్లేట్ల పంపిణీ

■ కొండాపూర్, అక్టోబర్ 6 : మండలంలోని మారేపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు భోజన ప్లేట్లను బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు వెంగళ్‌దాస్ విఠల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

## గొర్రెల పంపిణీ పూర్తి చేయాలి

■ సంగారెడ్డి కలెక్టరేట్, అక్టోబర్ 6 : గొర్రెల పంపిణీలో భాగంగా డీడీలు కట్టిన వారికి వెంటనే గొర్రెలను పంపిణీ పూర్తి చేయాలని గొర్రెల పెంపకందారులు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ గొర్రెలు, మేకల పెంపకందారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు.